సమస్యల సత్వర పరిష్కారానికి కృషి

- కలెక్టర్ రాహుల్‌రాజ్
- ప్రజావాణిలో 85 దరఖాస్తులు

మెదక్, మార్చి 24 (నమస్తే తెలంగాణ): ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. ప్రజావాణికి 85 దరఖాస్తులు వచ్చాయి. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో డీఆర్‌వో భుజంగరావు, జడ్పీ సీఈవో ఎల్లయ్యతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఆయా శాఖలకు వచ్చిన ఆర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. ధరణి సమస్యలు-30, పెన్షన్-03, ఇందిరమ్మ ఇండ్లు-03, ఉద్యోగ ఉపాధిపై-02, ఇతర సమస్యలు-47 మొత్తం 85 దరఖాస్తులు అందాయి.

ప్రజావాణిలో అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

అర్జీదారుల సమస్యలు త్వరగా పరిష్కరించాలి

మెదక్ అర్బన్, మార్చి 24: అర్జీదారుల సమస్యలు త్వరగా పరిష్కరించాలని ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారుల

ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

ఫిర్యాదులు స్వీకరించి, త్వరగా పరిష్కరిస్తానన్నారు.

రామాయంపేటలో..

రామాయంపేట, మార్చి 24: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రజావాణి నిర్వహిస్తున్నదని తహసీల్దార్ రజినీకుమారి అన్నారు. తహసీల్ కార్యాలయంలో దరఖాస్తులు తీసుకున్నారు.

గంగమ్మతల్లి జాతరలో మెదక్ మాజీ ఎమ్మెల్యే

గంగమ్మ పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్ రూరల్, మార్చి 24: మండలంలోని కొంటూరు చెరువు వద్ద ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గంగమ్మతల్లి జాతరలో మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు. గంగమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహిళలతో కలిసి అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్‌పర్సన్ లావణ్యారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఆంజనేయులు, నాయకులు కిష్టయ్య రవీందర్, యాదగిరి, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

బీరప్ప కల్యాణంలో ఖేడ్ మాజీ ఎమ్మెల్యే

పెద్దశంకరంపేట, మార్చి 24: మూసాపేటలో సోమవారం జరిగిన బీరప్ప కల్యాణమహోత్సవానికి నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అభిషేకాలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కూతురు శ్రేయారెడ్డి, మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, నాయకులు దత్తు, శంకర్‌గౌడ్, విఠల్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, దేవయ్య, యాదయ్య, రేవంత్ తదితరులున్నారు.

వరి సాగుకు సమృద్ధిగా నీరందిస్తాం: కలెక్టర్

కొల్చారం, మార్చి 24: మండలంలోని వరిగుంతం గ్రామంలో కలెక్టర్ రాహుల్ రాజ్ సోమవారం పర్యటించి, వరిపంటను పరిశీలించారు. గ్రామానికి చెందిన ముత్యంగారి నర్సింహులు మూడెకరాల్లో వరిని సాగు చేశాడు. అదిప్పుడు పాలు తాగే దశలో ఉంది. ఈ సందర్భంగా కలెక్టర్ ఈ పొలాన్ని పరిశీలించి రైతుతో మాట్లాడారు. ఈ దశలోని వరి పంటకు ఇంకా ఎన్ని తడుల నీరు అవసరం, కోతకు వచ్చేందుకు పట్టే సమయం, సాగు నీరు పొదుపుగా వాడే పద్ధతి, ఏ రకం ధాన్యం వేశారు వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెండు లక్షల ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారని, ఇరిగేషన్ ద్వారా వేసిన వరి పంటకు సమృద్ధిగా సాగు నీరు అందుతుందన్నారు.

కొల్చారం: వరిలో తాళు కంకిని పరిశీలిస్తున్న కలెక్టర్

కౌడిపల్లి: వరిని పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

కౌడిపల్లిలో..

కౌడిపల్లి, మార్చి 24: క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మండలంలోని దేవులపల్లి గ్రామాన్ని సదర్శించారు. సాగవుతున్న వరి పంటను పరిశీలించారు. రైతులతో మాట్లాడి కోతకు వచ్చేందుకు ఎంతకాలం పడుతుందని, ఎన్ని తడుల నీళ్లు అవసరం అవుతాయి, నీటి పొదుపు పద్ధతులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో రెండు లక్షల ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారని, ఇరిగేషన్ ద్వారా వరి పంటకు సమృద్ధిగా నీరు అందిస్తున్నామన్నారు. వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ పంట రక్షణ చర్యలు చేపడుతున్నారు. కలెక్టర్ వెంట వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న పదో తరగతి పరీక్షలు

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 24: పదో తరగతి పరీక్షలు సజావుగా కొనసాగుతున్నాయి. మూడో రోజు ఇంగ్లిష్ పరీక్ష నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 68 కేంద్రాల్లో 10,380 మందికి 10,357 మంది హాజరయ్యారు. రామాయంపేట, నిజాంపేట, నార్సింగి, చేగుంట మండలాల్లోని 10 పరీక్షా కేంద్రాలను డీఈవో రాధాకిషన్ సందర్శించారు. పాపన్నపేట, కౌడిపల్లి, చిలిపిచెడ్, వెల్దుర్తి, శివ్వంపేట మండలాల్లోని 19 పరీక్షా కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు చేశా రు. జిల్లాలో 99.78 శాతం విద్యార్థులు హాజరైనట్లు డీఈవో తెలిపారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్, డీబార్ జరగలేదని పేర్కొన్నారు.

చండూర్ ఎత్తిపోతల (లిఫ్ట్)కు మట్టి రోడ్డు

చండూర్ లిఫ్ట్‌కు మట్టి రోడ్డు వేయిస్తున్న రైతులు

చిలిపిచెడ్, మార్చి 24: మండలంలోని చండూర్ గ్రామ శివారులో మంజీరా నది వద్ద ఉన్న ఎత్తిపోతల(లిఫ్ట్) మరమ్మతులకు నోచుకోకపోవడంతో ముళ్లపొదలు కప్పేశాయి. దీంతో లిఫ్ట్‌కు వెళ్లి రోడ్డు, ట్రాన్స్‌ఫార్మర్ పూర్తిగా ధ్వంసమయ్యాయి. గ్రామస్తులు కలెక్టర్, ఎమ్మెల్యే, ఇరిగేషన్ డీఈలకు వినతి పత్రాలు అందజేశారు. కొన్ని రోజుల కింద ఇరిగేషన్ అధికారులు వచ్చి లిఫ్ట్‌ను పరిశీలించారు. లిఫ్ట్‌కు వెళ్లి రోడ్డు పూర్తిగా ధ్వసం కావడంతో రైతులు అందరూ కలిసి రోడ్డు వేయిస్తే లిఫ్ట్‌కు మరమ్మతులు చేస్తామని కాంట్రాక్టర్ తెలిపారు. ఈ విషయంపై గ్రామంలోని రైతులు అందరూ కలిసి గ్రామసభ ఏర్పాటు చేసుకుని ఎకరాకు రూ.5 వేల నుంచి 8 వేల వరకు డబ్బులు వసూలు చేసి, మట్టిరోడ్డు వేయిస్తున్నారు. తర్వాత లిఫ్ట్‌కు మరమ్మతులు చేసి పంటలకు సాగు నీరు అందిస్తామని కాంట్రాక్టర్ తెలిపారు. కార్యక్రమంలో రైతులు శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహులు, శేషాద్రి, విష్ణు, రాకేష్‌నాయక్, శ్రీకాంత్‌రెడ్డి, అంజిరెడ్డి, రమేశ్, దేవయ్య పాల్గొన్నారు.

బాలయ్య కుటుంబానికి న్యాయం చేయాలి

విద్యుత్ నియంత్రణ మండలి సలహా సభ్యుడు శశిధర్‌రెడ్డి

పాపన్నపేట, మార్చి 24: పొలం పనులు చేసుకుంటున్న బాలయ్య విద్యుత్ షాక్‌తో మృతిచెందాడు. బాలయ్య కుటుంబానికి సత్వర న్యాయం చేయాలని విద్యుత్ నియంత్రణ మండలి సలహా సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పాపన్నపేటకు చెందిన బట్టి బాలయ్య పొలాన్ని కౌలుకు తీసుకుని వ్యవసాయ పనులు చేస్తుండగా కరెంట్ షాక్‌తో మృతిచెందాడన్నారు. ఉన్న తాధికారులు స్పందించి బాలయ్య కుటుంబానికి పరిహారం వచ్చేలా చూడాలన్నారు.

అకాల వర్షంతో మొక్కజొన్నకు తీవ్ర నష్టం

అకాల వర్షానికి నేలకొరిగిన మొక్కజొన్న

చేగుంట, మార్చి 24: అకాల వర్షానికి మండలంలోని పలు గ్రామాల్లో మొక్కజొన్న పంట నేలకొరిగింది. దీంతో తీవ్ర నష్టం వాటిల్లింద ని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని కర్నాల్‌పల్లి, మక్కరాజిపేట్, రాంపూర్ తదితర గ్రామాల్లో మొక్కజొన్న గాలివాన బీభత్సానికి నేలవాలింది. కర్నాల్‌పల్లికి చెందిన బుచ్చన్నగారి రాజాగౌడ్ ఐదెకరాల్లో వేసిన మొక్కజొన్న, ఎకరంన్నర తెల్లజొన్న వేశాడు. లక్షల పెట్టు బడి పెట్టి పంటను సాగు చేయగా, రాత్రి వీచిన గాలివానకు నష్టం జరిగిందని రైతు రాజాగౌడ్ తెలిపారు. పంట నష్టానికి ప్రభుత్వం పరిహారం ఇచ్చి ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

శివ్వంపేట, మార్చి 24: మండలంలోని మగ్దుంపూర్‌లో అనారోగ్యంతో కాసనబోయిన నర్సయ్య మృతిచెందాడు. ఇదే గ్రామానికి చెందిన షేర్‌ఖాన్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ కుటుంబాలకు మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తా రూ.5వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. అల్లీపూర్‌లో జరిగిన పెద్దమ్మతల్లి జాతరకు హాజరై మొక్కున్నారు. ఆయన వెంట మాజీ సర్పంచ్‌లు సోము అశోక్, సుగుణశ్రీనివాస్, పత్రాల శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఉప సర్పంచ్ పద్మావెంకటేశ్, గ్రామకమిటీ అధ్యక్షుడు లక్ష్మీనర్సయ్య, కొండల్ తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేస్తున్న మహేశ్‌గుప్తా

మల్లన్నజాతరలో బాల్య వివాహాలపై అవగాహన

పాంప్లెంట్లు అందజేస్తున్న అధికారులు

శివ్వంపేట, మార్చి 24: మల్లన్నజాతరలో బాల్యవివాహాలపై ఐసీడీఎస్ అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కృషి చేశారు. తిమ్మాపూర్‌లో మల్లన్నజాతరలో ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో హేమభార్గవి ఆధ్వర్యంలో సిబ్బంది బాల్యవివాహాలు, బాలల అక్రమ రవాణా, మహిళా శిశు ఆరోగ్యం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పోక్సో చట్టం, 181, 1098 హెల్ప్‌లైన్ నంబర్ల గురించి వివరించారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్‌వైజర్ సంతోష, జెండర్ స్పెషలిస్టు కవిత, నాగమణి, మల్టీ టాకింగ్ స్టాఫ్ లక్ష్మణ్, రమేశ్, అంగన్‌వాడీ టీచర్లు రేణుక, పద్మ తదితరులు ఉన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

విద్యార్థులతో యోగా చేయిస్తున్న శ్రీనివాస్

నర్సాపూర్, మార్చి 24: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని యోగాచార్యుడు పి.శ్రీనివాస్ తెలిపారు. సోమవారం రెడ్డిపల్లిలో ఉస్మానియా విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం సౌజన్యంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరంలో హార్ట్‌ఫుల్‌నెస్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వారు యోగా సాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అశోక్, వరప్రసాద్, ప్రోగ్రాం అధికారి సురేశ్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చెరువు పూడికతీత

చెరువులో మట్టిని తీస్తున్న యంత్రాలు

వెల్దుర్తి, మార్చి 24: సెహగల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చెరువుల్లో పూడికతీయడంతో పాటు మరమ్మతులు చేయిస్తున్నట్లు సంస్థ ప్రతినిధి మల్లికార్జున్ తెలిపారు. సోమవారం మండలంలోని దామరంచ చెరువులో పూడికతీతతో పాటు కట్ట పటిష్ట పనులను ప్రారంభించారు. సంస్థ ఆధ్వర్యంలో గ్రామాల్లోని చెరువులను అభివృద్ధి చేయనున్నట్లు మల్లికార్జున్ తెలిపారు.

నేటి విద్యార్థులే రేపటి దేశ భవిత

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 24: దేశ భవిత నేటి విద్యార్థులపైనే ఉందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హుస్సేన్ అన్నారు. యువ ఉత్సవ్-2025లో భాగంగా మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు రోజుల పాటు జరిగే వికసిస్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ విద్యార్థులు వజ్ర సంకల్పంతో ముందుకు రావాలన్నారు. యువత తలచుకుంటే సాధించలేనిది లేదన్నారు. ఈ నోడల్ కళాశాల పరిధిలో మెదక్ కళాశాలతో పాటు సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాలకు చెందిన యువత పాల్గొన్నారు. 150 మందిని ఎంపిక చేశారు. సోమవారం 75 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మంగళవారం మరో 75 మంది పాల్గొంటారు. రాష్ట్రస్థాయిలో ఎంపికైన విద్యార్థులు పార్లమెంట్‌లో మాట్లాడే అవకాశం కలుగుతుందన్నారు. ఎన్‌వైకే డైరెక్టర్ కిరణ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

మౌలిక సూత్రాలను దెబ్బ తీస్తున్న కేంద్రం

సీపీఐ రాష్ట్ర కౌన్సెల్ సభ్యుడు ఖాలెక్

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 24: కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ మౌలిక సూత్రాలను దెబ్బతీస్తూ నియోజకవర్గాల డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని తగ్గించేందుకు ప్రయత్నిస్తుందని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, జిల్లా కార్యదర్శి టీఎం ఖాలెక్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డీలిమిటేషన్ దక్షిణాది రాష్ట్రాలకు గొడ్డలి పెట్టువంటిదన్నారు. ప్రస్తుత జనాభా లెక్కల ఆధారంగా డీలిమిటేషన్ చేపడితే లోక్ సభ సీట్లు ఉత్తరాదిన పెరిగి దక్షిణాదిన తగ్గుతాయన్నారు. డీలిమిటేషన్ ప్రక్రియపై ప్రస్తుతమున్న నిషేధాన్ని మరో పాతికేళ్ల దాకా పొడిగించాలన్నారు. 1971 జనాభా లెక్కల ఆధారంగా ఖరారు చేసిన లోక్‌సభస్థానాల సంఖ్యనే అప్పటిదాకా కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు చట్టాలను తుంగలో తొక్కుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా పెట్టుబడి దారి వ్యవస్థకు బీజేపీ ప్రభుత్వం కొమ్ముకాస్తోందని విమర్శించారు.

పేట పంచాయతీకి 9.20 లక్షల ఆదాయం

పెద్దశంకరంపేట, మార్చి 24: పెద్దశంకరంపేట మేజర్ గ్రామ పంచాయతీ అభివృద్ధికి తైబజార్ వేలం ద్వారా రూ.9.20 లక్షల ఆదాయం సమకూరినట్లు డీఎల్‌పీవో సురేశ్‌బాబు సోమవారం తెలిపారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో పెద్దశంకరం పేటకు చెందిన పోచయ్య రూ.9.20 లక్షలకు పాట పాడి తైబజార్ దక్కించుకున్నట్లుట్లు పేర్కొన్నారు. పేట పంచాయతీ అభివృద్ధికి ఈ నిదులు వినియోగిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీవో విఠల్‌రెడ్డి, ఈవో వెంకట్రాములు తదితరులున్నారు.

నర్సాపూర్ రూ.3,50 లక్షలకు

నర్సాపూర్, మార్చి 24: నర్సాపూర్ మున్సిపల్ తైబజార్, పశువుల సంతకు వేలం పాట నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తైబజార్ బహిరంగ వేలంలో ఐదుగురు పాల్గొనగా, రూ.30,10,000 ఎక్కువ ధరకు పాట పాడి కోళ్ల సందీప్ కైవసం చేసుకున్నట్లు పేర్కొన్నారు. పశువుల సంత వేలంలో ఇద్దరు పాల్గొనగా చింతకుంట శ్రీకాంత్ అధిక ధర రూ.3,50,000 లకు కైవసం చేసుకున్నారని తెలిపారు.

రూ. 3.42 లక్షలకు శివ్వంపేట

శివ్వంపేట, మార్చి 24 : మండల కేంద్రమైన శివ్వంపేటలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం తైబజార్ వేలంపాటను తహశీల్దార్ కమలాద్రి, పంచాయతీ కార్యదర్శి రమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. శివ్వంపేటకు చెందిన వడ్డెరి సురేశ్ రూ. 3లక్షల42 వేలకు తైబజార్‌ను దక్కించుకున్నాడు. అయితే గతంలో రూ. 3లక్షల77వేలకు వేలం రాగా ఇప్పుడు కొంత ఆదాయం తక్కువగా వచ్చింది.

రామాయంపేటలో వేలం వాయిదా

రామాయంపేట, మార్చి 24: తైబజార్ వేలానికి దరఖాస్తులు ఏమీ రానందున వాయిదా వేస్తున్నట్లు కమిషనర్ దేవేందర్ తెలిపారు. గత తైబజార్ కాంట్రాక్టర్ బకాయి సొమ్ము చెల్లించకపోవడంతో ఆయనకు నోటీసులు జారీ చేసినట్లు కమిషనర్ తెలిపారు.

ప్రభుత్వ దవాఖానకు అంబులెన్స్ అందజేత

నర్సాపూర్, మార్చి 24: మెదక్ ఎంపీ రఘునందన్‌రావు తన పుట్టినరోజును పురస్కరించుకుని మెదక్ పార్లమెంట్ పరిధిలోని 7 నియోజకవర్గాలకు 7 అంబులెన్సులు ప్రభుత్వ దవాఖానలకు అందజేశా రు. నర్సాపూర్ ఏరియా దవాఖాన అంబులెన్సును బీజేపీ జిల్లా అధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్ సోమవారం సూపరింటెండెంట్ పావనితో కలిసి ప్రారంభించారు.

పెండింగ్ వేతనాలు ఇవ్వాలని కార్మికుల వినతి

వినతి పత్రం అందజేస్తున్న కార్మికులు

నిజాంపేట, మార్చి 24: మూడు నెలల నుంచి జీతాలు రావట్లేదని, దీంతో చాలా ఇబ్బందులు కలుగుతున్నాయని నిజాంపేట పంచాయతీ పారిశుధ్య కార్మికులు ఎంపీడీవో రాజిరెడ్డికి సోమవారం వినతి పత్రం అందజేశారు. సకాలంలో జీతాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో చెత్త సేకరణ, ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు చెప్పిన పనులు, ట్రాక్టర్ నడుపుటకు, వీధి దీపాల నిర్వహణ వంటి పనులు రోజూ చేస్తున్నామన్నారు. ప్రభుత్వం జీతాలు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా జీతాలు నెలల కొద్ది రాకపోవడంతో కుటుంబ పోషణ భారమవుతున్నదన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో సీఐటీయూ నాయకురాలు బాలమణి, పారిశుధ్య కార్మికులు బత్తుల రాములు, కొమ్మాట రవి, మైసయ్య తదితరులు ఉన్నారు.

ప్రేమ పేరుతో యువతి వేధింపులు

అనిల్ (ఫైల్)

వెల్దుర్తి, మార్చి 24: అప్పులు అధికం కావడం, బర్డ్‌ఫ్లూ భయంతో కోళ్లఫారం వృథాగా ఉండడంతో మనస్తాపానికి గురైన యువకుడు పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చికిత్స పొందుతూ గాంధీ దవాఖానలో మృతిచెందాడు. గ్రామస్తుల కథనం ప్రకారం.. మండలంలోని శెట్‌పల్లి గ్రామానికి చెందిన పడిగె అనిల్‌కుమార్ (26) కోళ్లఫారం నిర్వహిస్తుంటాడు. బర్డ్ ఫ్లూ భయంతో కోళ్లు లేక ఫారం ఖాళీగా ఉండడం, బోర్లు వేయడం, ట్రాక్టర్ కొనుగోలు చేయగా, అప్పులు రోజురోజుకి పెరగడంతో మనస్తాపానికి గురైన అనిల్ శుక్రవారం పురుగు మందు తాగాడు. గమనించిన కుటుంబసభ్యులు, ఇరుగుపొరుగు వారు చికిత్స నిమిత్తం గాంధీకి తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో సోమవారం మృతిచెందాడు. మృతుడికి భార్య దీపిక, మూడు నెలల కూతురు ఉంది. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్దుర్తి పోలీసులు తెలిపారు.

చేపల వేటకు వెళ్లి ఒకరు మృతి



శ్రీనివాస్ (ఫైల్)

శివ్వంపేట, మార్చి 24: చేపలవేటకు వెళ్లి ఒకరు మృతి చెందిన ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై మధుకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని దొంతి గ్రామానికి చెందిన మత్స్యకారుడు కట్ల నర్సింలు (50) ఆదివారం గ్రామంలోని చెరువులో చేపలవేటకు వెళ్లాడు. సాయంత్రమైనా రాకపోవడంతో చెరువులో వెతికినా ఆచూకీ లేకపోవడంతో సోమవారం చెరువులో గాలించారు. నర్సింలు మృతదేహం లభించింది. మృతుడి తమ్ముడు పోచయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా కొత్త వెంకటేశం



నూతన అధ్యక్ష, కార్యదర్శులు

పాపన్నపేట, మార్చి 24: ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా కొత్త వెంకటేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం పాపన్నపేటలో నిర్వహించిన ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శి బెజగం విఠలేశ్వర్, కోశాధికారిగా గడ్డం రాజు, సంఘం మహిళా అధ్యక్షురాలిగా కొత్త సరస్వతి, ప్రధాన కార్యదర్శిగా స్వప్న, కోశాధికారిగా జ్యోతి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో కొత్త పల్లి, పాపన్నపేట, చీకోడ్ సొసైటీ అధ్యక్షులు త్యాగర్ల రమేశ్, దత్తరాజు, మల్లేశం, పాపన్నపేట గ్రామ సంఘం అధ్యక్షుడు గజవాడ రాజేశ్వర్, నాయకులు అశోక్, రాజ్‌కుమార్, రవీందర్, శ్రీనివాస్, రాములు తదితరులు ఉన్నారు.

ముస్లింలకు నిత్యావసర సరుకులు పంపిణీ

చేగుంట, మార్చి 24: రంజాన్ మాసంలో పేద ముస్లింలకు నిత్యావసర సరుకులు అందజేసినట్లు ప్రముఖ వ్యాపారవేత్త ఎండీ నవాబ్ జానీ పేర్కొన్నారు. రెడ్డిపల్లికి చెందిన నవాబ్ జాని సోమవారం రూ.50 వేల విలువగల సరుకులు అందించారు.

క్షయవ్యాధికి నివారణ సాధ్యమే

రామాయంపేట, మార్చి 24: క్షయవ్యాధిని ముందస్తుగా గుర్తిస్తే, నివారణ సాధ్యమవుతుందని డీ.ధర్మారం పీహెచ్‌సీ డాక్టర్ హరిప్రియ అన్నారు. సోమవారం ప్రపంచ టీబీ దినోత్సవం సందర్భంగా పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. క్షయవ్యాధికి మందులు ఉన్నాయని, ఆందోళనకు గురికావద్దన్నారు. క్షయవ్యాధికి గురైన వారికి మందులు అందజేశామన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

EAPCET NEET
ONLINE CRASH COURSE
30 days @ Rs 8888/-
TEST SERIES
5 Grand Tests @ 888/-
50% Discount Today
Call: 8645 322 633
Jatadhara Ed Tech

WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు
వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం.
జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330663-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న ఒప్పందములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అక్రమ అరెస్టులు చేయడమే ప్రజాపాలన?: సీఐటీయూ

శివ్వంపేట, మార్చి 24 : ఇచ్చిన హామీలు అమలుచేయాలని ప్రశ్నిస్తున్న అన్నిరంగాల వారిని అక్రమ అరెస్టులు చేయడమే ప్రజాపాలనా అని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మహేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సమావారం ఆశవర్కర్లు హైదరాబాద్ చాలో కమిషనరేట్ వెళ్తుండగా అక్రమంగా ఆశాలను అరెస్టు చేయడాన్ని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి తీవ్రంగా ఖండించి మాట్లాడారు. ఆశవర్కర్లకు ప్రభుత్వం న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన ఆశావర్కర్లను పోలీసులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

నర్సాపూర్‌లో..

నర్సాపూర్,మార్చి24: ఆశవర్కర్లకు బడ్జెట్‌లో ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు కేటాయించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కడారి నాగరాజు డిమాండ్ చేశారు.

బ్రాహ్మణ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వైద్య ప్రభాకర శర్మ

మెదక్, మార్చి 24 (నమస్తే తెలంగాణ): తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర ఎన్నికలు భువనగిరి జిల్లా స్వర్ణగిరి దేవాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ ఎన్నికలు రాష్ట్ర బ్రాహ్మణ సంఘం చెర్మన్ వెన్నంపల్లి జగన్మోహన్ శర్మ, దర్శనం శర్మ, జోషి గోపాల శర్మ ఆధ్వర్యంలో ఎన్నికల అధికారి దేశపతి రాజశేఖర శర్మ నిర్వహణలో ఏర్పాటుచేశారు. రాష్ట్రం లోని ఉమ్మడి పది జిల్లాల నుంచి ఓటు హక్కు కలిగిన బ్రాహ్మణ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాష్ట్ర అధ్యక్ష పదవికి డాక్టర్ మోతుకురు రామేశ్వరరావు, కోశాధికారిగా డాక్టర్ సముద్రాల విజయ సారధిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శి పదవి కోసం ముగ్గురు పోటీ పడ్డారు. ఈ ఎన్నికల్లో సంగారెడ్డి జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రామారావు దేశ్‌పాండేకు 99 ఓట్లు, ఖమ్మం జిల్లాకు